శాంతి భారత్ సేవా సమాజ్ నూతన కమిటీ

ముషీరాబాద్: ప్రసిద్ధిగాంచిన శాంతి భారత్ సేవా సమాజ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఇంద్రనగర్‌కు చెందిన నందగిరి నర్సింహ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా కేఎల్ సత్యనారాయణ, ఎంజీ అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి ఎల్ నర్సింహరావు, కార్యదర్శి కేఎం హరిబాబు, కమిటీ చైర్మన్‌గా బి.నర్సింగ్‌రావు, పంచాయతీ కమిటీ చైర్మన్ సుక్కబాల నర్సింహ, కోశాధికారి కేఎస్ వెంకటరమణ, దేవాలయ చైర్మన్ గుండ్ల రాజు, కార్యదర్శి పి.ఎం.సత్యనారాయణ, సాంస్కృతిక కమిటీ కార్యదర్శి హరికృష్ణ, కార్యనిర్వహన కార్యదర్శి ఎం.భాస్కర్, ప్రచార కార్యదర్శి ధనరాజ్, కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్, ఆర్.నర్సింగ్‌రావు, రామకృష్ణలను ఎన్నుకున్నారు. తమ పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని అధ్యక్షులు నందగిరి నర్సింహ్మ తెలిపారు.

బధ్రుక కళాశాలలో 'టై యూ హైదరాబాద్'



కాచిగూడ: సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని బధ్రుక కళాశాల డైరెక్టర్ జనరల్ ప్రొ. అభిరామకృష్ణ అన్నారు. కాచిగూడలోని కళాశాలలో మంగళవారం 'టై యూ హైదరాబాద్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'బిల్డ్ యువర్ ఎంటర్‌ప్రెన్యూర్ మైండ్ సెట్'అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. టై హైదరాబాద్ గ్లోబల్ సంస్థ ద్వారా యువతకు వ్యవస్థాపక నైపుణ్యాలు, మార్గదర్శకత్వం, నెట్ వర్కింగ్ అవకాశాలు అందించడంలో ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని అన్నారు.

పేద బ్రాహ్మణ విద్యార్థినికి ఆర్థికసాయం



విద్యార్థిని తండ్రి జయరాంకు చెక్కు అందజేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు రమణారావు

నల్లకుంట: నిరుపేద కుటుంబానికి చెందిన మనస్విని అనే బ్రాహ్మణ విద్యార్థిని నగరంలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో కళాశాలకు చెల్లించాల్సిన మొదటి ఏడాది ఫీజుకు సంబంధించి రూ.80వేల చెక్కును మంగళవారం ట్రస్ట్ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు ట్రస్ట్ తరఫున ఆ విద్యార్థిని తండ్రి గూడా జయరాంకు అందజేసి మాట్లాడారు. బ్రాహ్మణ పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ట్రస్ట్ సహకారం అందిస్తుందన్నారు. ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దేవులపల్లి రంగారావు, దేశ్‌ముఖ్ రమాకుమార్, డి.అశోక్‌కుమార్, మంత్రి లీలాబాయి, గూడా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలలకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచాలి

చిక్కడపల్లి: బాలలకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. పుస్తక పఠనంపై బాలల్లో ఆసక్తిని కలిగించడానికి నీతి కథలు, బాల సాహిత్యం, బొమ్మలు వంటి విభిన్న పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం గ్రంథాలయ కార్యదర్శి పి.పద్మజ ఆమెకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జి.సరిత, ప్రమేలత, వచన్‌కుమార్, షబానా, గ్రంథపాలకులు చంద్రకళ, సీతామహాలక్ష్మి, అవినాష్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, బొల్లం మహేందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్యనాటకం ప్రేక్షకరంజకం

చిక్కడపల్లి: మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో మంగళవారం రాత్రి శ్రీరామ సుగ్రీవమైత్రి పద్యనాటకాన్ని ప్రేక్షకరంజకంగా ప్రదర్శించారు. కళాకారులు పాత్రోచితంగా నటించి ప్రదర్శనను రక్తికట్టించారు. అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ గాయకుడు డీఎస్‌వీ శాస్త్రి రచయిత చక్రాల లక్ష్మీకాంతశర్మకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించి మాట్లాడారు. లక్ష్మీకాంతశర్మ నిత్య కృషీవలుడని కొనియాడారు.



చక్రాల లక్ష్మీకాంతశర్మను పురస్కారం అందజేసి సత్కరిస్తున్న డీఎస్‌వీ శాస్త్రి

రోడ్లు అస్తవ్యస్తం

కంకరతేలి గుంతలుగా మారిన తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జి పక్కలేన్



మోరం క్వారీలేన్ వద్ద రోడ్డు ఇలా..



గోల్నాక కార్పొరేటర్ లావణ్య నివాసం సమీపంలో గుంతలమయంగా మారిన రోడ్డు



పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



మయూరిలేన్ వద్ద రోడ్డు ఇలా..

నల్లకుంట: డివిజన్‌లో అంతర్గత రహదారులు కంకరతేలి గుంతలమయంగా మారాయి. అస్తవ్యస్తంగా మారాయి. అటు ప్రజాప్రతినిధులు, ఇటు జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జి నుంచి నల్లకుంట రైల్వే ట్రాక్ పక్క లేన్ బీటీ, సీసీ తేలిపోయి గుంతలమయంగా మారింది. తిలక్‌నగర్ నుంచి శంకరమఠం వైపు వెళ్లే వాహనదారులు ఫీవర్ చౌరస్తా నుంచి వెళ్లాలంటే రత్నానగర్ వరకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాలి. దీంతో తిలక్‌నగర్ రైల్వే ట్రాక్ రోడ్డులో వెళితే దూరం తగ్గడంతో పాటు త్వరగా వెళ్తారు. ఈ రోడ్డులో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

రాత్రి వేళల్లో ఇబ్బందులు

చీకటి పడిందంటే ఈ రోడ్డులో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలీక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఛిద్రమైన రోడ్డుకు మరమ్మతులు చేయించకుండా జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ప్రజాప్రతినిధులు తమ వీధిలో కనీసం పర్యటించడం లేదని వాపోతున్నారు.

ప్రజాప్రతినిధులు పర్యటిస్తే తెలుస్తది..

ప్రజాప్రతినిధులు ఈ వీధిలో పర్యటిస్తే రోడ్డు దుస్థితి ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని చెబుతున్నారు. విదిలేని పరిస్థితిలో గుంతలమయంగా మారిన రోడ్డులో ప్రయాణిస్తున్న తమ వాహనాలు పాడవుతున్నామని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించిన ఛిద్రమైన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్



బర్కత్‌పుర చౌరస్తాలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాచిగూడ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరినాథ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేపీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం బర్కత్‌పుర చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలుమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల ప్రజలకు వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన హయాంలోనే 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి విజితారెడ్డి, సీహెచ్ మురళీకృష్ణ, ఆర్.నర్సింగ్‌రావు, వీరయ్యగౌడ్, లింగం, నందు, రాజేష్, వైఎస్సార్ అభిమానులు సతీష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, నాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు భారత్ సేవాశ్రమమ్ చేయూత



కవాడిగూడ: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అపారంగా నష్టపోయిన కామారెడ్డి వరద బాధితులను తమ వంతుగా రూ.6లక్షల విలువ చేసే సరుకులను తీసుకెళ్తున్నట్లు భారత్ సేవాశ్రమ్ నగర అధ్యక్షుడు స్వామి మునీశ్వరానంద, నగర కార్యదర్శి స్వామి వెంకటేశ్వరానంద తెలిపారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లో సేవాశ్రమ్ వద్ద వారు మాట్లాడుతూ... చీరలు, దోతీలు, దుప్పట్లు, బిస్కెట్లు, నిత్యావసరాలను తీసుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ వరద విపత్తులు ఎదురైనా తమ ఆశ్రమం నుంచి సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.

స్వాతంత్య్రానికి పూర్వమే ఎస్టీ జాబితాలో లంబాడీలు



గిరిజన సంఘంలో జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న గిరిజన నాయకులు

కవాడిగూడ: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'లంబాడీల రిజర్వేషన్.. వాస్తవాలు.. కుట్రలు'అనే అంశంపై లంబాడీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సేవాలాల్ సేనా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ నాయక్ మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాపురావు సుప్రీం కోర్టులో కేసు వేశారని మండిపడ్డారు. ఈ కేసులకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఉందా.? లేదా.? అనేది సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ స్పష్టం చేయాలన్నారు. 1976లో అక్రమంగా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని అనడంలో నిజంలో లేదన్నారు. అలాంటి వారికి తాము స్వాతంత్య్రానికి పూర్వం నుంచే తాము ఎస్టీ జాబితాలోనే ఉన్నామని చెప్పారు. నిజాం పరిపాలనలో కూడా 1931 జనాభా లెక్కలో కూడా తమను ఎస్టీగా గుర్తించారని తెలిపారు. గిరిజనుల జాతులు మధ్య చిచ్చు పెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు.

◆ మాజీ మంత్రి రవీందర్‌నాయక్ మాట్లాడుతూ... రాజకీయ నిరుద్యోగులు కొంత మంది వారి స్వార్థం కోసం కేసులు వేశారని మండిపడ్డారు. వారి స్వార్థ రాజకీయాల కోసమే తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు కేసులు వేశారని మండిపడ్డారు. వీరి నాటకాలను సాగనివ్వమన్నారు. లంబాడీలు ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా అసత్యం ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భవిష్యత్ కార్యచరణపై ఈనెల 4న బంజారా భవన్‌లో లంబాడీ సంఘాల ఐక్య సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రిటైడ్ ఐజీ జగన్నాథరావు, ప్రొఫెసర్ అశోక్, తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షుడు శ్రీరాం నాయక్, గిరిజన ఐక్య వేదిక రాజేష్ నాయక్, వెంకటేష్ చౌహాన్, గణేష్ నాయక్ , సంపత్ నాయక్, రవి నాయక్, నామానాయక్, శ్రీను నాయక్, శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రం దానంపై అవగాహన అవసరం



నేత్రదానం చేసిన వారితో వాసన్ ఐ కేర్ ప్రతినిధుల బృందం

కవాడిగూడ: నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన అవసరమని నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ విజువల్ ఎంపవర్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ డా. కళావతి అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐకేర్ ఆధ్వర్యంలో జాతీయ 45వ ఐ డోనేషన్ పక్షోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్‌పీసీబీ తెలంగాణ జాయింట్ డైరెక్టర్ ఎల్.కళావతి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ కె.శశిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వివిధ రకాల కారణాలతో కంటిచూపు కోల్పోయి అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశంలో దాదాపు 12 లక్షల మంది కార్నియాల్ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు దేశంలో అంధత్వాన్ని దూరం చేయడానికి నేత్రదానం చేయడంలో ప్రజలను మరింత భాగస్వాములు చేయాలని వారు పిలుపునిచ్చారు. వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్ మాట్లాడుతూ వాసన్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 13వేల మందికిపైగా ఉచితంగా కార్నియాల్‌ను సేకరించి అంధత్వంతో బాధపడుతున్న వారికి కోమల్ మార్పిడి అందజేసిందని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

నల్లకుంట: భాద్రపద మాసం మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారామాంజనేయ సరస్వతి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా అర్చక స్వాములు ముందుగా గణపతికి తొలిపూజలు కావించి సీతారామాంజనేయ స్వామి, పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జ్ఞాన సరస్వతి మాతకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో పండితుల మంత్రోచ్చారణల నడుమ చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవధాన్యాలు, పలుసు కుంకుమ హోమంలో వేసి ఆవునెయ్యితో పూర్ణాహుతి చేశారు.



న్యూ రామాలయంలో చండీహోమం నిర్వహిస్తున్న వేదపండితులు

గోల్నాకలో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ లావణ్య



పటేల్‌నగర్, అనంతరాంనగర్‌లలో గణేశ్ వేడుకల్లో అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మండప నిర్వాహకులు





నింబోలిఅడ్డలో... ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య



మయూరీ సాంస్కృతిక సమాఖ్య మండప పూజలో ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య



నర్సింహబస్తీలో.. ఓబీసీ మోర్చా నేత ఆనంద్‌గౌడ్



పూజలో నల్లకుంట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు



పూజలో బీజేపీ నేత ఏడెల్లి అజయ్‌కుమార్



మండపాల నిర్వాహకులకు హెల్మెట్లు, గ్లౌజులను అందజేస్తున్న ఎస్.శరత్‌శ్యామ్



గణపతి బప్పా మోరియా

అపురూప గజముఖం.!



బహురూప వినాయకం.!



గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో కనుల పండువగా కొనసాగుతున్నాయి. భక్తులు వివిధ రూపాల్లో గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించి నిత్య పూజలు చేస్తున్నారు. మంగళవారం 6వ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో సంధ్యకాల హారతిలో పాల్గొని గణపతిని దర్శించుకున్నారు. మండపాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే విధంగా మధ్యాహ్నం, సాయంత్ర మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.శరత్‌శ్యామ్ ఆధ్వర్యంలో మండప నిర్వాహకులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా హెల్మెట్లు, గ్లౌజులు, టెస్టర్లు, టేపులు అందజేశారు. – అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



అద్వకేట్స్‌కాలనీలో అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ టి.రవీందర్



శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో అన్నదానం చేస్తున్న రఘుగౌడ్



లక్ష్మీగణపతి ఆలయంలో జరిగిన పూజలో కాంగ్రెస్ నేత అరవింద్‌కుమార్ యాదవ్



గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



దోమలగూడలో.. కార్పొరేటర్ రచనశ్రీ



తిలక్‌నగర్‌లోని గంగాభవాని అసోసియేషన్.



బండమైసమ్మ నగర్‌లో...



గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు